# సీనియర్ పాత్రికేయునికి మాతృ వియోగం

పలువురి సంతాపం

వృద్ధాప్యంతో కన్నుమూసిన సీనియర్ పాత్రికేయుడు అంజన్న తల్లి శేషమ్మ

కరీంనగర్ లో ముగిసిన అంత్యక్రియలు



(జనతా న్యూస్ , హుజురాబాద్): హుజురాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు తిరునగరి ఆంజనేయస్వామి మాతృమూర్తి తిరునగరి శేషమ్మ (88) బుధవారం మధ్యాహ్నం కన్నుమూశారు. ఆమె గత కొద్ది కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. శేషమ్మ మరో ఇద్దరు కుమారులు తిరునగరి రమేష్ కుమార్ విశ్రాంత ఉపాధ్యాయుడు కాగా మరో కుమారుడు తిరునగరి వెంకటేశ్వర స్వామి కరీంనగర్ జిల్లా కేంద్రంలో హాన్స్ ఇండియా ఇంగ్లీషు దిన పత్రికకు స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేస్తున్నారు. కాగా శేషమ్మ అంత్యక్రియలు బుధవారం సాయంత్రం కరీంనగర్ లో జరిగాయి. శేషమ్మ మూర్తికి పలువురు ప్రముఖులు సంతాపం కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, మాజీ ఎంపీ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, అంబుజా గ్యాస్ ఏజెన్సీ అధినేత పివి మదన్ మోహన్ రావు, పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి, రాజకీయ ప్రముఖులు కొట్టె మురళీకృష్ణ, గంగాడి కృష్ణారెడ్డి, దొంత రమేష్, సందమల్ల బాబు, నేరెళ్ల మహేందర్, గూడూరి స్వామిరెడ్డి, సంపంగి రాజేందర్ (మైఖేల్), పోతుల సంజీవ్, కొలిపాక శంకర్, ఇరుమళ్ల సురేందర్ రెడ్డి, పోలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎడవెల్లి కొండల్ రెడ్డి, తోట రాజేంద్ర ప్రసాద్, చొల్లేటి కిషన్ రెడ్డి, కళ్లెపు మోహన్ రావు, కందుల ఆదిరెడ్డి, పోరెడ్డి శంతన్ రెడ్డి, గందె శ్రీనివాస్, ప్రతాప తిరుమల్ రెడ్డి, అపరాజ ముత్యం రావు, టీయూడబ్ల్యూజే నాయకులు నగునూరి శేఖర్, గాండ్ల శ్రీనివాస్, గడ్డం రాజిరెడ్డి, కోరెం సుధాకర్ రెడ్డి, సీనియర్ పాత్రికేయుడు తాడూరి కరుణాకర్, ఐలు రమేష్, హుజురాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాయిత రాములు, కామని రవీందర్, సీనియర్ పాత్రికేయులు మామిడి రవీందర్, కేసిరెడ్డి నర్సింహా రెడ్డి, గడ్డం ధర్మా రెడ్డి, సాంబశివరెడ్డి, పరాంకుశం కిరణ్ కుమార్, కట్కూరి మల్లా రెడ్డి, పబ్బ తిరుపతి, నిమ్మటూరి సాయి కృష్ణ, మక్సూద్, రాజు, భరణి, సంపత్ తదితరులు శేషమ్మ మృతికి సంతాపం తెలిపారు.

## నిఫా, దుర్గా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ .....




కరీంనగర్, జనతా న్యూస్: సంవేదన టు అంతర్జాతీయ రక్తదాన మహోత్సవంలో భాగంగా నిఫా , దుర్గ యూత్ అసోసియేషన్ రేకుర్తి కరీంనగర్ వారి ఆధ్వర్యంలో బుధవారం రోజున కరీంనగర్ ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ ను చేపట్టారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా నీఫా అధ్యక్షులు గోల్లెతిరుపతి , ఫౌండర్ ప్రెసిడెంట్ దుర్గా యూత్ అసోసియేషన్ నిర్వహణలో జరిగిన ఈ మెగా బ్లడ్ డొనేషన్ ప్రోగ్రామ్ కి రాష్ట్ర నిఫా అధ్యక్షులు కన్నవేణి యాదవ్ రాజు ముఖ్య అతిథిగా హాజరై రక్తదానంలో పాల్గొన్న 40 మంది యువకులను ప్రశంసించి, వారికి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదాన శిబిరాల వల్ల ఆపదలు ఉన్నటువంటి వ్యక్తులను ఆదుకోవడానికి ఎంతో దోహదపడతాయన్నారు. యువత తమ వంతు సామాజిక బాధ్యతగా ఈ రక్తదాన శిబిరంలో స్వయంగా పాల్గొనడం హర్షించదగ్గ విషయమన్నారు. నీఫా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గొల్లె తిరుపతి మాట్లాడుతూ నిస్వార్థంతో ఎప్పుడైతే యువత ముందుకు వచ్చి ఈ సమాజాన్ని ఆదుకోవాలని ఆలోచన చేస్తుందో అప్పుడు సమాజంఎంతోబాగుపడుతుందన్నారు. సమాజానికి చేయతనివ్వడానికి యువత ఎప్పుడు ముందుండాలన్నారు. యువత సమాజానికి చేసే సేవ ఎప్పుడు వృధా కాదని , మంచి పనులు ఎప్పుడూ కూడా యువత చేయడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ఫ్రీడమ్ ఫైటర్స్ రాజ్ గురు, భగత్ సింగ్ ,సుఖదేవుల యొక్క ఆనాటి స్వాతంత్ర సంగ్రామ స్ఫూర్తిని త్యాగాలను యువత గుర్తుంచుకోవాలన్నారు.. నీఫా రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కరీంనగర్ ఒకటవ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ ఈ సందర్భంగా యువతకు ప్రేరణ కల్పించే అంశాలపైవిలువైనసందేశాన్ని తెలియజేశారు. ఇట్టి మెగా బ్లడ్ డొనేషన్ పాల్గొన్నక్యాంపులో పాల్గొన్న యువతకు ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ కన్వీనర్ వెంకటేశ్వరరావు ప్రభుత్వం తరఫున అందించే సర్టిఫికెట్ ను ప్రధానం చేశారు. ఇట్టి ప్రోగ్రాంలో నిఫా, దుర్గ యూత్ అసోసియేషన్ అసోసియేషన్ ప్రతినిధులు గోల్లే రాజశేఖర్, గొల్లె అరుణ్, దుర్గా యూత్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గడల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి దుర్గం శేఖర్,గోల్లె ప్రవీణ్ ,దుర్గం శ్యామ్ బండారి వంశీ ,ఎం కుమార్ ఐలయ్య, యూత్ సభ్యులు, ఎన్వైసీ వాలంటీర్లు పాల్గొన్నారు.

# డిగ్రీ విద్యార్థులకు విస్తృత ఉద్యోగ అవకాశాలు

విద్యార్థులు ప్రతిభను పెంచుకోవాలి

మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్


సింగాపురం వివిఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో విబ్జిఆర్ 2025 విద్యార్థుల ఉత్సవాన్ని ప్రారంభించిన సతీష్ కుమార్




హుజురాబాద్, ఏప్రిల్ 9 జనతా న్యూస్: నేటి కాలంలో బీఎస్సీ, బీకాం లాంటి డిగ్రీ కోర్సులను పూర్తిచేసిన విద్యార్థులకు కూడా ఉన్నత శ్రేణి కంపెనీలో విస్తృతమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే, వీఎస్ఆర్ డిగ్రీ కళాశాల కార్యదర్శి వొడితల సతీష్ కుమార్ అన్నారు. బుధవారం హుజరాబాద్ మండలం సింగాపురంలోని విఎస్ ర్ డిగ్రీ కళాశాలలో 20వ వార్షికోత్సవం సందర్భంగా విబ్జిఆర్ 2025 విద్యార్థుల ఉత్సవ కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ వివిఎన్ హనుమకుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు, విద్యార్థులు చదువుతోపాటు ఏదైనా ఒక రంగంలో విశేషమైన ప్రతిభను కలిగి ఉండాలని అన్నారు. అలాగే కంప్యూటర్ అప్లికేషన్లు, నైపుణ్యం, అనుభవం కలిగి ఉండాలని సూచించారు. ఏదైనా ఉద్యోగం రావాలంటే అంతర్జాతీయ సంస్థలు పరీక్షలు పెడతాయని, ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయని, గ్రూప్ డిస్కషన్ వంటివి నిర్వహిస్తాయని ఇందుకు తగినట్టుగా విద్యార్థులు సన్నద్ధం కావాలని సూచించారు. ప్రతిభ కలిగిన విద్యార్థులకు కార్పొరేట్ కంపెనీలు మంచి అవకాశాలు, మంచి వేతనాలు ఇస్తున్నాయని అన్నారు. దీంతోపాటు విద్యార్థులు ప్రభుత్వ నిర్వహించే గ్రూప్ వన్, గ్రూప్ టు వంటి పరీక్షలతో పాటు.. సివిల్ సర్వీసెస్ ఎంచుకునే అవకాశం కూడా ఉంటుందని అన్నారు. వివిఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులను అన్ని రకాలుగా తీర్చిదిద్దే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సేవలందించాలని లక్ష్యంతో స్థాపించిన కళాశాల 20 వసంతాలు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. కేవలం చదువు పైనే కాకుండా విద్యార్థులు అన్ని రంగాల్లోనూ రాణించాలని అన్నారు. సమయం అత్యంత విలువైందని, అది దాటిపోతే రాదని, విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఏదైనా చేయగలం అని ఆత్మవిశ్వాసాన్ని కలిగి ఉండాలని అన్నారు. లక్ష్యంపై దృష్టి పెడితే సాధించలేనిది ఏమీ లేదని అన్నారు. కళాశాలలో ఉన్న లైబ్రరీ వంటి సదుపాయాలు ఉపయోగించుకోవాలని క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ హనుమకుమార్ మాట్లాడుతూ.. కళాశాలలో మంచి నాణ్యమైన విద్యను అందిస్తున్నామని విద్యార్థుల్లోని సృజనాత్మక శక్తిని బయటికి తీసే కార్యక్రమాలు అనేకం నిర్వహిస్తున్నామని తెలిపారు. యూనివర్సిటీ స్థాయిలో విద్యార్థులు ప్రముఖులు సాధించాలని, మంచి ప్రతిభ ఉంటే.. క్యాంపస్ ప్లేస్మెంట్స్ వస్తాయని అన్నారు. డిగ్రీ కోర్సులకు ప్రాధాన్యత పెరిగిందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు కార్పొరేట్ రంగంలో అవకాశాలు, బ్యాంకులు, ప్రైవేటు రంగంలో అవకాశాలు ఉన్నాయని అన్నారు. విద్యార్థులు కాంపిటీటివ్ పరీక్షల్లో నెగ్గే విధంగా సన్నద్ధం కావాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎల్కతుర్తిలో బి ఆర్ ఎస్ సభా స్థలిని పరిశీలించిన మాజీ ఎంపీ బోయినపల్లి



### మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్‌తో కలిసి పరిశీలన

హుజురాబాద్, ఏప్రిల్ 9 జనతా న్యూస్: హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఈ నెల 27 న బి ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ హాజరయ్యే బి ఆర్ ఎస్ రజతోత్సవ సభాస్థలిని బుధవారం కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్.. హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ తో కలిసి సందర్శించారు. సభాస్థలివద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. అనంతరం అయన మాట్లాడుతూ.. ఎల్కతుర్తి సభ చరిత్రాత్మకం కాబోతోందని జోస్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాది మంది ఈ సభకు హాజరవుతున్నారని, సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పార్కింగ్ కోసం ప్రత్యేకంగా స్థలాన్ని ఏర్పాటు చేశామన్నారు. నాడు తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించి లక్షలాది మందిని చైతన్యం చేసి ప్రజా ఉద్యమాల ద్వారా కేంద్రాన్ని ఒప్పించి ప్రజాస్వామ్య పద్ధతిలో కేసీఆర్ తెలంగాణ సాధించారని గుర్తు చేసారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసి నెంబర్ వన్ రాష్ట్రంగా కేసీఆర్ గడచినా పదేళ్లలో తెలంగాణను నిలిపారని ప్రశంసించారు. గత పదేళ్లలో తెలంగాణ అన్ని రంగాల్లో పురోగతి సాధించి ఆదర్శ రాష్ట్రంగా నిలించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు మొదటి నుండి అన్యాయం చేసిందని అన్నారు. నాడు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ పురోగతి సాధించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మార్పు పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజల్ని వంచించిందని, ఎన్నికల హామీలను అమలు చేయలేదని మండిపడ్డారు. నాడు కేసీఆర్ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తే.. నేడు రాష్ట్రంలో రైతులు తలలు పట్టుకునే పరిస్థితి ఉందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి తో తెలంగాణకు ఒరిగిందేమి లేదని అన్నారు. రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని, రేవంత్ రెడ్డి ప్రజల్లో పూర్తి విశ్వసాని కోల్పోయారని, కాంగ్రెస్ నిజస్వరూపాన్ని ప్రజలు గమనించారని ఆయన అన్నారు.

**బహిరంగ సభ విజయవంతం చేయండి : సతీష్**

ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏప్రిల్ 27న బి ఆర్ ఎస్ అధినేత కెసిఆర్ హాజరయ్యే కెసిఆర్ హాజరుకానున్న రజతోత్సవ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. సుమారు రెండువేల ఎకరాల్లో సభ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సభకు సుదూర ప్రాంతాల నుండి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# విద్యా ప్రమాణాలే కాదు.. ఉద్యోగుల ప్రయోజనాలనూ కాపాడాలి

ఉద్యోగుల, ఉపాధ్యాయుల కు ఇచ్చిన హామీలు వెంటనే పరిష్కరించాలి

పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావుల కార్ వెంకటేష్ ( ఆర్కె )



హుజురాబాద్ ఏప్రిల్ 9 జనతా న్యూస్: ప్రభుత్వ పాఠశాల విద్యలో ప్రమాణాలు పెంచడంతో పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావుల కార్ వెంకటేష్ ( ఆర్కె ) అన్నారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో బుధవారం విలేకరులతో అయన మాట్లాడుతూ అధికారంలో వచ్చిన వెంటనే ఉద్యోగుల, ఉపాధ్యాయుల హామీలను నెరవేరుస్తామని చెప్పిన సి ఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయులకు బాకీ ఉన్న డీఏలు ,పెండింగ్ బిల్లులు, పిఆర్సి, కామన్ సర్వీస్ రూల్స్ ,సిపిఎస్ రద్దు నగదు రహిత వైద్యం వంటి అనేక హామీలు ఇప్పటికి అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఎన్నికల్లో మాయ మాటలు చెప్పి ప్రభుత్వ ఉద్యోగులను, ఉపాధ్యాయులను మోసం చేసే విధంగా చేస్తే సహించేది లేదని అయన అన్నారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ లేకుంటే రాష్ట్రస్థాయిలో ఆందోళన చేపట్టి మరో ఉద్యమం ప్రారంభిస్తామని తెలిపారు. న్యాయపరమైన డిమాండ్లను పోరాటం ద్వారా సాధిస్తామని, ఎంతోమంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ విరామం విరమణ చేసి బెనిఫిట్స్ పొందక ఆరోగ్య, ఆర్థిక , పరిస్థితులు దెబ్బతిని కూతుళ్ళ పెళ్లిళ్లు చేయలేక, హౌసింగ్ లోన్లు కట్టలేక ఆత్మహత్యకు పాల్పడే విధంగా ఉన్నాయని, వారి కుటుంబ పరిస్థితులు ఆగమ్య గోచరంగా ఉంటే ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తోందని ఆరోపించారు. పెన్షనర్ బెనిఫిట్స్ ప్రభుత్వం పొందక ఎవరైనా ఆత్మహత్యకు పాల్పడితే అది ప్రభుత్వ హత్యగానే భావిస్తామని, దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఉద్యోగుల హక్కులపై పోరాటం చేస్తామని ఆర్కే వెంకటేష్ వెల్లడించారు.




# శ్రీవాగ్దేవి డిగ్రీ కళాశాలలో ఘనంగా వీడుకోలు సమావేశం

హుజూరాబాద్, ఏప్రిల్ 9 జనతా న్యూస్: హుజూరాబాద్ పట్టణంలోని స్థానిక శ్రీ వాగ్దేవి డిగ్రీ కళాశాలలో బుధవారం రోజు డిగ్రీ విద్యార్థులు ఫేర్వెల్ డే ను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల కరస్పాండెంట్ ఏనుగు మహిపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో కష్టపడి చదివినప్పుడే ఉన్నత స్థాయికి వెళతామని, చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలని ఉన్నత స్థాయిలో చూడాలని కష్టపడి చదివిపిస్తున్నారని, వారి కష్టానికి తగినట్లు విద్యార్థులందరూ భవిష్యత్తులో మరింత పట్టుదలతో చదివి ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉన్నత స్థానాలలో స్థిరపడి ప్రతిఫలంగా ఇవ్వాలని అన్నారు. ప్రిన్సిపల్ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ప్రతి సంవత్సరం అద్భుతమైన ఫలితాలు సాధిస్తూ, అనేక మంది విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగులుగా స్థిరపడ్డారు అన్నారు. ఎందరో విద్యార్థిని విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. మీరు కూడా గొప్పగా చదివి కళాశాలకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. తదనంతరం విద్యార్థిని విద్యార్థులు అందరూ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని నృత్య ప్రదర్శనలు చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఏనుగు మహిపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ బొక్కల ప్రవీణ్ రెడ్డి, కొలిపాక రమేష్, జల్ల సుధాకర్, వెంకటేష్, శ్రీనివాస్ తదితర అధ్యాపక బృందం తో పాటుగా విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

